
# రూపాయి ఎమ్.ఓ




సి.వి.సూర్యనారాయణమూర్తి

పసిమనసులో చెరిగిపోని ముద్రవేయగల శక్తి కొందరు ఉపాధ్యాయులకి ఉంటుందన్న నా అభిప్రాయానికి మూలకారణం రాఘవయ్యగారు. ఎప్పుడో పదిహేను సంవత్సరాల క్రిందట ఆయనచెప్పిన పాఠాలు తలచుకుంటే ఈనాటికీ మధుర స్మృతిగానే ఉంటుంది. విద్యార్థులను అయస్కాంతంలా ఆకర్షించే శక్తి ఆయన వ్యక్తిత్వంలో ఒక భాగం మాత్రమే.

మా అనుబంధం ఈనాటికీ కొనసాగడానికి గల ఒక కారణం, ఆయనపట్ల నా ఆరాధనా భావం అయితే, మరొకటి ఆయన కొడుకు మూర్తి, అతనూ, నేనూ పదేళ్ళపాటు కలిసి చదివాం. ఉద్యోగరీత్యా అతను దూరం వెళ్ళాడు. మా ఊరి హైస్కూల్లో రిటైరయిన రాఘవయ్యగారు మాత్రం, ఊరినానుకొని ఉన్న చిన్న పల్లెటూళ్ళో ఇల్లు కట్టుకుని స్థిరపడ్డారు. పేరుకు అది వేరే ఊరుగాని, అన్నివిధాలుగానూ మా పట్నంలో చేరినట్లే. సిటీబస్సులు కూడా ఆ ఊరు మీదుగానే వెడతాయి.

నేను సాయంకాలాలు షికారుకు బయలుదేరితే వాళ్ళ ఇంటివైపే నా కాళ్ళు దారి తీస్తాయి. ఓసారి మేస్టారిని పలకరించి, అనుభవసారములైన ఆయన మాటలు విని, మూర్తిని గురించి విశేషాలడిగి తిరిగిరావడం తరుచూ నేను చేసేపని.

ఆరోజు మామూలుగా పిచ్చా, పాటీ మాట్లాడి బయలుదేరబోతుంటే పోస్టుబంట్రోతు వచ్చి మనియార్డరొచ్చిందని మేస్టారిని పిలిచాడు. ఆయన సంతకంచేసి, కూపను తీసుకుని చదివి, "ఏమేవ్! మూర్తి దగ్గర్నుంచి మనియార్డరొచ్చింది" అని ఆవిడను కేకేశారు. పోస్ట్‌మాన్ జేబులోంచి ఒక రూపాయి నోటు తీసి ఆయన చేతిలో పెట్టాడు, ఇంతలో ఆవిడ బయటకు వస్తూ రెండు కప్పులతో కాఫీ తీసుకొచ్చి ఒకటి నాకూ మరొకటి ఆ పోస్టు బంట్రోతుకూ ఇచ్చింది, "కాఫీ తీసుకో రామయ్యా" అంటూ.

మరో నిముషం ఉండి మనియార్డరు కూపను తీసుకుని లోపలికెళ్ళిపోయింది.

పోస్ట్‌మేన్ కాఫీ తాగడం పూర్తిచేసి ఆయన దగ్గర శలవు తీసుకుని బయలుదేరాడు ఇంకా ఏదో డబ్బు ఇస్తాడేమో అని అనుకుంటున్ననాకు ఆశ్చర్యమే కలిగింది. మూర్తి

తండ్రికి ఒక్క రూపాయి పంపించడ మేమిటి అడుగుదామని నోటిదాకా వచ్చింది. కాని మళ్ళా ఏదో ఆలోచన వచ్చి విరమించుకున్నాను.

సరిగ్గా అటువంటి సంఘటనే మరోసారి మరోసారీ జరగడంతో నాలో చాలా రకాల అనుమానాలు వచ్చాయి. మూర్తి నాకు బాగా తెలుసు. ప్రస్తుతం రాఘవయ్యగారి కుటుంబం అతని సంపాదన మీదనే ఆధారపడి వుంది. అతనూ బాగానే సంపాదిస్తున్నాడు మరి ఇలా ఒకటీ రెండూ రూపాయలు పంపించడంలో అర్థమేమిటి?

నా ఆలోచనలు రకరకాలుగా సాగాయి. చిన్నతనంలో తల్లితండ్రులు తనమీద చూపించే ప్రేమను అనుభవిస్తూ చాలామంది పిల్లలు అనుకుంటారు— పెరిగి పెద్దయిన తరువాత వాళ్ళకు వీలైనంత సేవచేసి ఆనందం కలిగించాలని. అంతేకాదు, తనతోబాటు కష్టసుఖాలలో పాలు పంచుకున్న చెల్లాయిలనీ, తమ్ముళ్ళనీ, వాళ్ళ కోర్కెలు తీర్చడం ద్వారా సంతోష పెట్టాలని మనస్ఫూర్తిగా నిర్ణయించుకుంటారు.

అయితే పెళ్ళి అయి తనకంటూ ఒక కొత్త జీవితం ఏర్పడినాక, స్వార్థపు నీడలు మనసుని ఆవరించి, వాళ్ళ ఆలోచనా స్వభావాన్నే మార్చేస్తాయేమో!

నా అనుభవంలో ఎంత గొప్పవాళ్ళయినా తల్లితండ్రులను దైవాలుగా చూసే కొడుకులనూ చూశాను, సంపాదన మొదలు పెట్టినదే తడవుగా వారిని మరచిపోయిన దౌర్భాగ్యులనూ చూశాను. ఎన్నోరకాల మనుష్యులయినా యీ లోకంలో ఉండే అవకాశం ఉంది. అయితే, నాకు తెలిసిన మూర్తి వేరు. 'మంచివాడు' అన్న పదానికి ఉదాహరణలు ఇమ్మంటే నాకు తెలిసిన జాబితాలో మొదటి పేరు అతనిదే. అటువంటివాడు కూడా ఈ డబ్బు నిర్మించే స్వార్థపు వలలో చిక్కుకుని తల్లితండ్రులను అలక్ష్యం చేస్తున్నాడా? ఈ ఆలోచన నిజమైతే, మనుషులపట్ల నా విశ్వాసాలు చాల దెబ్బతింటాయి. మూర్తి కూడ అలా చేస్తాడంటే, నా మనసు నమ్మటంలేదు. అయినా, అంత స్వార్థపరుడైతే డబ్బు పంపకపోవచ్చు. కాని ఈ 'ఒక రూపాయి' మనియార్డ రేమిటి?

మేము కాలేజీలో చదివే రోజుల్లో, ప్రతి నెల మొదటివారంలో మూర్తికి మని

## విప్లవం

విప్లవం కాదు పిల్లలాట
అది మేధావుల మెదళ్ళలోని పోరాటం
కత్తులూ, కాగడాలతో రాదు విప్లవం
కాలేకడుపులూ, గుండెలు కలిసి
పుట్టించేదే విప్లవం
వినాశనానికి దారితీసేదికాదు విప్లవం
సస్యశ్యామలం వైపుకు సాగిపోయేదే
విప్లవం
కలకలలాడడానికి కావాలి విప్లవం
గలగలలాడుతు సాగడానికి పుట్టాలి
విప్లవం
విప్లవంలేని జాతిచరిత్ర
ఉంటుంది చప్పగా

— యం. బాలకృష్ణ

యార్డరు వచ్చేది. వందలకి వందలు, అడగనవసరం లేకుండా తనకు పంపిన తండ్రిని ఈనాడు ఇలా బహూకరిస్తున్నాడా మూర్తి? ఒకరూపాయి పంపడానికి అతనికి సిగ్గు లేదూ! అందుకు ఏ కారణం చెప్పుకుని అతను అంతరాత్మను సరిపెట్టుకుంటున్నాడో!

మూడోవ్యక్తిని నాకేఇంత బాధగా ఉంటే ఆ మహానుభావుడు రాఘవయ్యగారు ఈ అవమానం ఎలా సహిస్తున్నారో! ఆ విషయం అడిగి మరింత బాధ పెట్టిన వాణ్ణి అవుతానేమోనన్న ఊహతోనే ఆయనను అడగలేదు. అయితే ఆయన మాటల్లోగానీ, ప్రవర్తనలో గానీ, ఏ రకంగానూ బాధపడుతున్నట్లు నేను గమనించలేదు. ఆ మూర్తిగాడు ఎప్పుడు వస్తాడా! ఎప్పుడు విషయం తేల్చేద్దామా! అని కాచుకున్నాను.

ఈలోగా ఇంకో చిత్రమైన విషయం తెలిసి, నా ఊహల్ని మరింత బలపరిచింది. రాఘవయ్యగారుంటున్న చిన్నఊరికి తపాలా బట్వాడా సౌకర్యం ఉన్నప్పటికీ, అక్కడ పోస్టాఫీసు (అంటే మనియార్డర్లూ, రిజస్ట్రేషనూ వగైరాలు చేసేది)లేదు. అటువంటి వాటికి వాళ్ళు టౌనులోకి రావలసిందే. మా కొట్టుకి దగ్గర్లో ఉన్న పోస్టాఫీసుకి ఆయన వస్తుంటారు.

ఆ పోస్టుమేస్టరొకరోజున నాతో "మీ మేస్టారు ఎప్పుడూ కొడుక్కి ఒక రూపాయి పంపుతాడేమిటండి! అదేవన్నా 'అచ్చి' వచ్చిందా?" అని అడిగాడు నవ్వుతూ. ఆయన ఉదహరిస్తున్న 'మేస్టారు' రాఘవయ్యగారే. మా కిద్దరికీగల సాన్నిహిత్యం ఆయనకి తెలుసు. కాగా, మరిన్ని వివరాలడిగి నేను తెలుసుకున్న విషయం యొక్క సారాంశము ఏమిటంటే, రాఘవయ్యగారుకూడ మూర్తి పేర తరుచూ ఒక రూపాయి మనియార్డరు పంపుతుంటారు. ఈ కొత్త విషయం తెలుసుకుని, అందుకు కారణాలు ఊహించసాగాను. ఇలా జరుగుతున్నదంటే అందుకు ఒక కారణం, ఆయన అప్పట్లో అదివాళకు కలిసి వచ్చిన పని అయివుండొచ్చు లేదా మూర్తి పంపిస్తున్న ఆ మనియార్డర్లకు అవమానం చెంది ఆయన తిరిగి పంపేస్తున్నాడనుకోవాలి.

ఎలా అనుకున్నా నా ఊహల్లో బలం లేకుండా ఉంది. ఈ చిక్కుసమస్య నా అంతటనేను విడదీయలేకపోగా, ఆ తండ్రీ కొడుకుల మధ్య ఏ పరిణామాలు రూపు దాలుస్తాయోనన్న భయం ఒకటి నన్ను బాధిస్తోంది.

* * *

కొన్నాళ్ళకు మూర్తి రానేవచ్చాడు. ఆ రోజే పనికట్టుకొని రోడ్డుమీదకు లాక్కుపోయాను.

"మూర్తీ! నీ స్వంతవిషయమే అయినా, ఒక ప్రశ్న అడుగుతాను. సరిగా సమాధానం చెబుతావా?"

ఆశ్చర్యంగా చూశాడు. "ఏమిట్రా అంత గొప్ప విషయం?" అడిగాడు.

మా అత్తగారితో అరగంట తగువాడితే చాలు నాకు ఆయాసం నీరసం గుండెదడ వచ్చేస్తున్నాయి డాక్టర్ మంచి టానిక్ రాసివ్వండి!



...ముకుటుంబం సమిధనేగదా ముఖ్యంగా ఆధారపడి ఉంది? నువ్వు వాళ్ళ సంగతింకరిగా చూస్తున్నావా ?"

"ఏం ఎందుకలా అడుగుతున్నావు?" అడిగాడు మూర్తి.

"ఏం లేదు వాళ్ళకు కనీసం నెలకి రెండుమూడు వందలయినా కావాలిగదా! నువ్వు ఆ మొత్తం సంపాదించలేని దరిద్రంలో ఉన్నావనుకోను. కాని నువ్వు చేస్తున్నదేమిటి? మీ నాన్నగారిలాంటి తండ్రికి ఒకటి రెండూ రూపాయలు మనియార్డరు చేస్తావా?"

## రూపాయి ఎమ్. ఓ.

అంతవరకూ 'సీరియస్'గా నా మాటలు విన్న మూర్తి పకపక నవ్వడం మొదలు పెట్టాడు. నా కోపాన్ని పట్టించుకోకుండా "పద మా యింటికి!" అన్నాడు.

"ఎందుకూ ఇక్కడే చెప్పొచ్చుగా?"

"పదరా!" అంటూ బలవంతంగా లాక్కుపోయాడు. రాఘవయ్యగారు వాలుకుర్చీలో కూర్చుని ఉన్నారు.

"నాన్నా! మీ 'బ్యాంకు ఎకౌంటు' పుస్తకం ఒకసారి ఇవ్వండి" అన్నాడు మూర్తి. ప్రక్కనే అలమారలోనించి తీసి ఇచ్చారాయన.

"చూడరా!" అంటూ అది నా చేతికిచ్చాడు. అందులో ప్రతినెలా మూడువందల రూపాయల చొప్పున ఆయన ఖాతాకు మెయిలు ట్రాన్స్‌ఫరు ద్వారా జమకట్టబడుతున్నట్లు అంకెలు తెలుపుతున్నాయి. అందులో కొంత కొంత తీసుకోవడం జరిగింది. మిగిలింది నిలవలో ఉంది. ఈలోగా మూర్తి ద్వారా విషయం విన్న మేష్టారు నవ్వుతూ,

"అసలు నాదీ కొంత పొరపాటుఉందోయ్ నువ్వు ఆ మనియార్డర్లు రావడం చూసినపుడే ఆ విషయం చెప్పి ఉండవలసింది. అయితే అవి తెచ్చిన రామయ్యముందు ఆ రహస్యం చెపితే అసలు వాటి ఉపయోగమే ఉండదు. ఆ తరువాత ఆ విషయం నువ్వు గమనించావన్న సంగతి మరిచిపోయాను" అన్నారు.

"అయితే అసలు విషయం ఏమిటి సార్" అడిగాను. మూర్తి అందుకున్నాడు, "బలే! అయితే యిది పెద్ద 'సస్పెన్స్' తెచ్చిపెట్టిందన్నమాట. నీకు అసలు విషయం చెప్పాలంటే మా ఊరి పోస్టాఫీసు గురించి కొంచెం చెప్పాలి. పంతులుగారు తెలుసుగా, నీకు? ఆయన గౌరవ పోస్టు మేష్టరు. ఆయన డ్యూటీ కార్డులూ, కవర్లూ వగైరాలు అమ్మటం, టౌనులోనుండి యీ ఊరి టపా తెప్పించి బట్వాడా చెయ్యడం దాని నిమిత్తం యీ రామయ్య నియమింపబడ్డాడు. ఇవి రెగ్యులర్ ఉద్యోగాలు కావు. జీతాలు కూడా చాల స్వల్పంగానే ఉంటాయి."

నాకు విసుగనిపించి, "ఈ సోదంతా ఎందుకురా చెబుతావు? అసలు విషయం చెప్పు" అన్నాను.

"దానికే వస్తున్నాను. మా ఊరికి రోజూ పది, పదిహేను ఉత్తరాలు మాత్రం వచ్చేవి. వాటిని తీరికగా అందజేసేవాడు రామయ్య. ఈమధ్య మరిన్ని కొత్త కుటుంబాలు ఏర్పడటంలో రోజూ వచ్చే ఉత్తరాల సంఖ్య బాగా పెరిగింది. అయితే రోజూ అన్ని ఉత్తరాలు మన వూరికి అక్కర్లేదని రామయ్య అభిప్రాయం, పూర్వం లాగానే రోజుకి పదో పరకో 'రిలీజ్' చేస్తాడు. అలాగ్న


స్వయం సాధక చికిత్సలు

జ్ఞాపకశక్తి పెంపొందించుకోడం ఎట్లా? సన్నబడడం ఎట్లా? మానసిక కలతలు వాటి నివారణ, యోగాభ్యాసం/నాచురోపతీద్వారా మధుమేహం రక్తపుపోటు ఉబ్బసం, మొల్లలు, కడుపులో మంట మొదలగు దీర్ఘ వ్యాధుల నివారణ కేటలాగు కొరకు రు. 1 స్టాంపులు పంపండి.

M/s మానసాయన్.
ఎమ్.జి. రోడ్, వరంగల్—506002.

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు.17.

ADMISSION NOTICE FOR BOYS & GIRLS

APPLICATIONS ARE INVITED FOR ADMISSION INTO THE FOLLOWING CORRESPONDENCE COURSES
(BOYS & GIRLS ★ONLY POSTAL TRAINING OFFERED ★FOR EMPLOYED & UNEMPLOYED)

GOVERNMENT OF INDIA & INDIAN UNION STATES RECOGNIZED ENGINEERING DEGREES & DIPLOMAS
(THE COLLEGE OFFERS EXCELLENT OPPORTUNITY TO QUALIFY AS AN ENGINEER)
A.M.I.E (1) A.M.I.E.T.E. (1), A.M.Ae.S.I. (1), A.M.I.I.Chem.E. (1),
A.M.I.I.M.E. (1), I.E.R.E. (U.K.) A.M.E. etc.
(All the above courses are recognised by the Government of India and all Indian Union States as equivalent to B.E. or B.Tech. Degree) in Civil, Electrical, Mechanical, Chemical, Metallurgical, Mining, Electronics & Communication Engineering, Metal Engineering, Aeronautical Engineering, Electronics & Radio Engineering, Marine Engineering, Production Engineering, Naval Architect Surveyor of the Institute of Surveyor (India), Automobile, L.C.E.L.M.E./L.E.E. & L.C.R.E. Radio & T.V., Agriculture Engineering, Refrigeration & Airconditioning Engineering, Draughtsmanship : (Civil & Mechanical Engineering & many other Courses).
ADMISSION QUALIFICATION : S.S.C. or H.S.C. or P.U.C. or Inter, or B.Sc. or Diploma Holders with any subjects.

1. GOVERNMENT OF INDIA & INDIAN UNION STATES RECOGNIZED COURSES : I.C.W.A. Cost & works Accountans
2. C.A. : Chartered Accountancy
3. Graduateship : A.M.I.B.M. (India) part A & B in Business-Management
4. Government of India : Company Secretaries Examinations.
5. Diploma : A.I.B.M. (India) in Business Management.
6. Chartered Secretaries (London).
7. City & Guilds of London Institute-Diploma Course in Industrial organization, Management Planning-Estimating & Costing Engineering.
ADMISSTON QUALIFICATION : S.S.C. or H.S.C. or P.U.C. or Inter or B.Sc. or ANY GRADUATE with any subjects.

NOTE : ONLY CORRESPONDENCE COURSES (POSTAL TRAINING) OFFERED FOR ALL ABOVE COURSES FOR EMPLOYED & UNEMPLOYED PERSONS.

FOR FULL DETAILED PROSPECTUS & ADMISSION FORM SEND Rs. 7/- (RUPEES SEVEN ONLY) by M.O. (MONEY ORDER) to "PRINCIPAL"

FOR FULL DETAILED PROSPECTUS & ADMISSION FORM SEND Rs. 6/- (RUPEES SIX ONLY) by M.O. (MONEY ORDER) to "PRINCIPAL"

INTERNATIONAL COLLEGE OF CORRESPONDENCE
KOTHI NO. 17, SOUTH PATEL NAGAR, NEW DELHI-110008

మిగతావి పారేసాడని కాదు సుమా! ఎప్పుడో అసలు ఉత్తరాలు లేని రోజుల్లో వాటిని తీసి ఇవ్వవచ్చుగదా అని అతని ఉద్దేశం కావచ్చు.''

ఇంతలో మేష్టారు అందుకున్నారు, ''వాడు ఆ పద్ధతి అనుసరించి చేస్తూండటం వల్లా, ఇంగ్లీషు అట్టే చదవడం అతనికి అంత యిష్టమైన పని కాకపోవడం వల్లా, మూర్తి రాసిన ఉత్తరాలు చాలా రోజుల పాటు అతని బొత్తిలో ఉండిపోయేవి. ఒక్కోసారి అసలు మనకు చేరేవీ కాదు. ఈ సంగతులు తెలీక, మూర్తి ఉత్తరాలు రాయడం నిర్లక్ష్యం చేస్తున్నాడని తలచి నిష్ఠూరంగా రాశాను. దానికి సమాధానంగా వాడు రిజిష్టరు పోస్టులో ఉత్తరం రాస్తూ ఆనెలలో నాలుగు ఉత్తరాలు రాసిన వైనం తెలిపాడు. వెళ్ళి పంతులుగారిని అడిగితే, ఆయన రామయ్య ఉత్తరాల బొత్తి వెతికించాడు. దానిలో మూడు ఉత్తరాలు బయట పడ్డాయి,''

నేను ఆశ్చర్యంగా వింటున్నాను.


''నేను కష్టంగా మాట్లాడేసరికి రామయ్యకి కోపం వచ్చింది. మీ ఉత్తరాలు మీకేవచ్చాయిగదా! ఇంకా ఎందుకలా గొంతు చించుకుంటారన్నట్లు మాట్లాడాడు. ఉత్తరాలు సమయానికి అందవలసిన అవసరం గురించి అతనికి నచ్చచెప్పటానికి ప్రయత్నించాను కానీ, నా ఉపాధ్యాయఅనుభవం అక్కడ వ్యర్థమైంది''

''రిపోర్టు చేయలేకపోయారా?'' అడిగాను.

ఆయన నవ్వుతూ, ''చేయవచ్చుననుకో! వాళ్ళు తగినచర్యలు కూడా తీసుకొంటారు — అయితే ఇటువంటి చిన్న ఊళ్ళలో అలాంటి చర్యలవల్ల ప్రయోజనం అంతగా వుండదు— వ్యక్తిగత వైషమ్యాలు రావడం తప్ప.'' అన్నారు.

''మరి, యీ మనియార్డర్ల కథ ఏమిటి?''

''అక్కడే మనకుకాస్త కలిసివచ్చింది. ఒకరోజున యథాలాపంగా పంతులుగారు రామయ్యకు ఏవోవిషయాలు ఉపదేశిస్తూండగా నేను వినడం తటస్థించింది. దాని సారాంశమేమిటంటే. రామయ్యని ఎవరూ ఏమీ చేయలేరుగానీ డబ్బువిషయంలో అంటే మనియార్డర్ల విషయంలో ఏమన్నా తకరారు జరిగిందా అది అంతటితో వదలదనీ, జైలు ప్రాప్తికూడా సిద్ధించవచ్చుననీ హెచ్చరించారు. అది రామయ్య మనసులో బాగా హత్తుకున్నట్లు నాకుతోచింది అప్పుడే నాకు యీ ఆలోచన కూడావచ్చింది. ఉత్తరం రాయాలంటే పదిహేను పైసలో, ఇరవై పైసలో అవుతుంది గదా! మరో అయిదు పైసల ఖర్చుతో పది రూపాయలవరకూ మనియార్డరు పంపవచ్చు. మనలో మనం రాసుకునే ఉత్తరాలబదులు ఇలా మనియార్డర్లు పంపుకుంటే, మనడబ్బు మనదగ్గరే ఉంటుంది, కావలసిన ముఖ్య విషయాలు ఆ మనియార్డరు కూపనులోనే రాసుకోవచ్చు. ఖచ్చితంగా అందుతాయి అంతే కాదు, అందినట్లు తిరుగు రశీదుకూడా మనకు వస్తుంది. అదీ సంగతి'' అన్నారు. ఇప్పుడుకూడా, ఆశ్చర్యపోవడం నా వంతే!



బాలల అకాడమీ సభ్యుల వినోదార్థం విజయవాడలో నృత్యం చేసిన కుమారి మంజరి.

## అవీ ఇవీ అన్నీ

### పరాజిత

గేయకావ్యము. రచన: శ్రీ కనపర్తి. 98 పేజీలు, వెల ఆరు రూపాయలు. ప్రతులకు: శ్రీ బుక్‌హవున్, నారాయణగూడ, హైదరాబాద్, లేక రచయిత పేర 4—2—25, సిరిసిల్ల, కరీంనగర్ జిల్లా.

### శ్రీసాయీ అనుసరణము.

రచయిత: కీ. శే. బాపట్ల హనుమంతరావు. 332 పేజీలు, వెల 12 రూపాయలు. ప్రతులకు: 1. శ్రీ బాపట్ల వెంకటపార్థసారధి, శ్రీ సాయీ నిలయం, చెరువు [పోస్టు] గుంటూరు జిల్లా. 2. శ్రీ సి. సాంబమూర్తి, శ్రీ షిర్డిసాయీ ప్రేమ మందిర్, 1—8—426, చిక్కడపల్లి, హైదరాబాద్—20.

### భగవద్రామానుజ స్తుతి

భక్తిసాహితి 31 వ పుష్పము. పరిష్కర్త ఉ. వే. ప్ర. శ్రీమాన్ శ్రీవచన భూషణం చక్రవర్తి వెంకట నృసింహాచార్యులు. [illegible] నూత్తన్దాదికారికై ప్రబంధమునకు సంస్కృత శ్లోకానువాద కర్త. తిరువిన్నవఊర్ ఆసూరి శ్రీనివాసాచార్యులు. 204 పేజీలు, వెల 8రూపాయలు, ప్రకాశకులు: శ్రీ గోదాగ్రంథమాల, ముసునూరు, కృష్ణాజిల్లా.

### త్యాగశిల్పము

లేపాక్షి దేవాలయ చరిత్ర పద్యకావ్యం. రచన: శ్రీ లంకా కృష్ణమూర్తి, శ్రీ పవి[illegible]కాల్వ చెంచు సుబ్బయ్య, వెల రు. 6.50. సోల్ డిస్ట్రిబ్యూటర్స్: సుదర్శన పబ్లికేషన్స్, కమలానగర్, అనంతపురం.

### ఎర్రనేల

పద్యకావ్యము. రచన: శ్రీ 'రామకృష్ణకటాక్ష' 52 పేజీలు, వెల 5 రూపాయలు. ప్రచురణ సుమిత్రా పబ్లికేషన్స్ 17—4—40, సుందరయ్య వీధి, చిత్తూరు.

మే 29న నటరాజ కళామండలిలో నాట్యం చేసిన ''విజయవాడ నాట్యత్రయం'' విద్యార్థులలో నాట్యంచేస్తున్న ఒక బాలిక కుమారి సుమ

